





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 27,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## బఫర్ జోన్ పేరుతో భారీ భూసేకరణ: కేటీఆర్

**డీపీఆర్‌ను సభ ముందు ఉంచాలని డిమాండ్**

**సీఎంమంత్రుల మధ్య వ్యత్యాసాలపై సందేహాలు**

**పేదల ఇళ్ల కూల్చివేతపై తీవ్ర విమర్శలు**

**ఆరోపణలను ఖండించిన మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, మార్చి 27: మూసీ అభివృద్ధి ప్రాజెక్టు మరోసారి రాజకీయ వాదోపవాదాలకు కేంద్రంగా మారింది. కేటీఆర్ శాసనసభలో ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తూ ప్రాజెక్టు డీపీఆర్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ఖర్చు, భూసేకరణ విధానం, బఫర్ జోన్ పరిమితులపై అనేక సందేహాలను లేవనెత్తారు. బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రాజెక్టు వ్యయం రూ.1.5 లక్షల కోట్లు ఉంటుందని ప్రకటించారని గుర్తు చేశారు. అయితే మంత్రి శ్రీధర్ బాబు తొలి విడత ఖర్చు రూ.67 వేల కోట్లు మాత్రమేనని చెప్పడంపై సందేహం వ్యక్తం చేశారు. డీపీఆర్ అసలు విలువ రూ.50 వేల కోట్లకు చేరుకునే అవకాశం

# విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యం..
# నిధులు పుష్కలం: సీఎం రేవంత్

**ఆరోగ్యశ్రీపై తప్పుడు ప్రచారాన్ని ఖండించిన ముఖ్యమంత్రి**

**నెలకు సగటున రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి**

**బకాయిలు చెల్లిస్తూ పథకం పరిధిని రూ.10 లక్షలకు పెంపు**

**బోధనాసుపత్రులకు ఆరోగ్యశ్రీ రోగులను మళ్లించే యోచన**

**సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ కింద వేల కోట్ల వ్యయం**


**వైద్య సేవల విస్తరణకు కొత్త ప్రణాళికలు సిద్ధం**



హైదరాబాద్, మార్చి 27: విద్య, వైద్యం రంగాలు ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైనవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు కీలక రంగాలకు అవసరమైనన్ని నిధులు కేటాయిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిధుల కోత విధించబోమని తెలిపారు. లక్ష్యాల సాధన కోసం అవసరమైతే అదనపు నిధులను కూడా విడుదల చేస్తామని పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ సీఎం ఆరోగ్యశ్రీ పథకం అమలు విధానాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెల సగటున రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. అయితే బకాయిల కారణంగా ప్రైవేటు ఆస్పత్రులు మూతపడుతున్నాయనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఖండించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు.

2023 డిసెంబర్ 7 నాటికి ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.627 కోట్లుగా ఉన్నాయని, ఆ బకాయిలను చెల్లిస్తూనే పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని వివరించారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద మొత్తం రూ.2,408.51 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927.99 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480.52 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం రూ.727.75 కోట్ల బకాయిలు ఉండగా, వారసత్వంగా వచ్చిన మరో రూ.100 కోట్ల బకాయిలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెల్లింపులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఇప్పటివరకు ఈ నిధి కింద రూ.2,046 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. మొత్తం ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ కింద దాదాపు రూ.4,500 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

రాష్ట్రంలోని వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 35 మెడికల్ కాలేజీలు ఉన్నప్పటికీ బోధనాసుపత్రుల్లో రోగుల రద్దీ తక్కువగా ఉందని చెప్పారు. అందువల్ల ఆరోగ్యశ్రీ లబ్ధిదారులను ఈ బోధనాసుపత్రులకు మళ్లించే చర్యలు చేపడుతున్నామని వివరించారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యం పెరిగి, సేవలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆస్పత్రుల నిర్వహణను



## 'అనర్హత' వివాదం మళ్లీ హైకోర్టులోకి

**కడియం శ్రీహరి, సంజయ్‌కుమార్‌లకు నోటీసులు జారీ**

**స్పీకర్ తీర్పును సవాల్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**ఫిరాయింపులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు ఆదేశం**

**వ్యక్తిగతంగా నోటీసులు అందించేందుకు పిటిషనర్లకు అనుమతి**

**తదుపరి విచారణ ఏప్రిల్16కు వాయిదా**

హైదరాబాద్, మార్చి 27: ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం మరోసారి న్యాయస్థానంలో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ హైకోర్టు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్లకు నోటీసులు జారీ చేసింది. వారి అనర్హతపై దాఖలైన పిటిషన్లలో స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై

# విరమణకు షరతులు

**ఇరాన్‌కు అమెరికా 15 ప్రతిపాదనలు**

**అంగీకరిస్తే నెలరోజుల కాల్పుల విరమణ ఆఫర్**

**ప్రతిపాదనలు తిరస్కరించిన టెహ్రాన్**

**అమెరికాకు 8 కఠిన షరతులు విధించిన ఇరాన్**

**కొనసాగుతున్న ఇజ్రాయెల్-ఇరాన్ దాడులు**



దుబాయ్ : పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో కాల్పుల విరమణకు అమెరికా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ ముందు 15 ప్రతిపాదనలు ఉంచగా, వాటిని అంగీకరిస్తే నెలరోజుల పాటు కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. అయితే ఆ ప్రతిపాదనలను ఇరాన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ముఖ్యంగా అణు, క్షిపణి కార్యక్రమాలను నిలిపివేయడం, హోర్మూజ్ జలసంధిపై నియంత్రణ వదులుకోవడం, హెజ్బొల్లా వంటి మిలిటెంట్ గ్రూపులకు మద్దతు నిలిపివేయడం వంటి షరతులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని



## కాంగ్రెస్ హయాంలో ఆస్పత్రుల బకాయిల పెరుగుదల: హరీశ్

**సభలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన**

**ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలు తిరస్కరణ**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఆరోగ్యశ్రీ పథకం అమలుపై రాజకీయ వాగ్వాదం మరింత వేడెక్కుతోంది. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, ఈ పథకంలో కొత్తగా ఎలాంటి మార్పులు తీసుకురాలేదని ఆరోపించారు. శాసనసభ లాబీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన, ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీపై నెలకు రూ.32 కోట్లు ఖర్చు అవుతుండగా, 2023 నాటికి అది రూ.68 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం చెబుతున్న రూ.89 కోట్ల నెలవారీ ఖర్చు కూడా సహజ పెరుగుదల మాత్రమేనని, ఇందులో ప్రత్యేకతేమీ లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రులకు బకాయిలు పెరిగాయని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరోగ్యశ్రీ అమలులో లోపాలు ఉన్నాయని, ఈ విషయాలను సభలో వివరించేందుకు తమకు అవకాశం

## మార్కాపురంలో ఘోర బస్సు ప్రమాదం
# 14మంది సజీవ దహనం


**స్టీరింగ్ లోపం, ఢీకొట్టిన టిప్పర్,, క్షణాల్లో అగ్నికీలలు**

**చిన్నారులు, మహిళలు సహా పలువురి దుర్మరణం**

**28 మంది గాయాలతో బయటపడినా మిగిలింది విషాదమే**


**స్పందనలో ఆలస్యం, భద్రతా లోపాలపై తీవ్ర ప్రశ్నలు**

**ప్రధాని సంతాపం, సహాయం ప్రకటనలు**



మార్కాపురం : ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తెల్లవారిన బతుకులను క్షణాల్లో చీకటిలో ముంచేసింది. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణ ఘటనలో 14 మంది సజీవ దహనం కావడం రాష్ట్రాన్ని కలిచివేసింది. నిద్రలో ఉన్న ప్రయాణికులు ఏం జరుగుతుందో గ్రహించేలోపే మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకంగా మారింది. తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరి వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యర్రగొండపాలెం దాటిన తర్వాతే ప్రమాద సంకేతాలు కనిపించాయి. స్టీరింగ్‌లో సమస్య తలెత్తడంతో డ్రైవర్ తాత్కాలికంగా మరమ్మతులు చేసి ప్రయాణాన్ని కొనసాగించాడు. అయితే కొండ మలుపు వద్ద

## పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. పార్కులు, రోడ్లకు విముక్తి





## మానవ అక్రమ రవాణా కేసు.. జగ్గారెడ్డిని నిర్దోషిగా ప్రకటించిన కోర్టు



## మార్కెట్ మిత్రులకు, కస్టమర్ లకు నా శ్రేయోభిలాషులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు



రామ నామం మధురం... రామనామం పవిత్రం. ఆ తారక మంత్రం మీ జీవితంలో సుఖ సంతోషాలతో నింపాలి. రామ అంటే రమ్యమైన వాడు... లోకాభిరాముడు. ఆ సత్యప్రతిని ఆశీస్సులతో మీ ఇల్లు ఆనందం నిలయంగా కావాలని ఆకాంక్షిస్తూ కస్టమర్ దేవుళ్లకు, మార్కెటింగ్ మిత్రులకు, నా శ్రేయోభిలాషులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**భ్రమరాంబిక ప్రాపర్టీస్**

**శ్రీరామ్ నగర్ కాలనీ నియర్ (బి వి కే) మల్టీప్లెక్స్ ఎల్ .బి. నగర్**

## భువనగిరి మండల ప్రజలకు, తాజ్ పూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు, గ్రామ ప్రజలకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు



రామ నామం మధురం... రామనామం పవిత్రం. ఆ తారక మంత్రం మీ జీవితంలో సుఖ సంతోషాలతో నింపాలి. రామ అంటే రమ్యమైన వాడు... లోకాభిరాముడు. ఆ సత్యప్రతిని ఆశీస్సులతో మీ ఇల్లు ఆనందం నిలయంగా కావాలని ఆకాంక్షిస్తూ భువనగిరి మండల ప్రజలకు, తాజ్ పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు, సిబ్బందికి, గ్రామ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు ద

**తాజ్ పూర్ సర్పంచ్, భువనగిరి మండల సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష- శ్రీనివాస్**

## తెలంగాణ ప్రజలకు, రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యానికి, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు



రామ నామం మధురం... రామనామం పవిత్రం. ఆ తారక మంత్రం మీ జీవితంలో సుఖ సంతోషాలతో నింపాలి. రామ అంటే రమ్యమైన వాడు... లోకాభిరాముడు. ఆ సత్యప్రతిని ఆశీస్సులతో మీ ఇల్లు ఆనందం నిలయంగా కావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రజలకు, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులకు, రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాల ల యాజమాన్యానికి, నారాయణపూర్ గ్రామ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల చైర్మన్, తెలుగు తేజం నంది అవార్డు గ్రహీత రాపర్తి సురేష్ గౌడ్**

## కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్. మల్లేష్



కల్వకుర్తి మార్చి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా షాంపూరి మల్లేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జమీల్ అహ్మద్ , ఉపాధ్యక్షునిగా ఎం నాగరాజు, జాయింట్ సెక్రటరీగా కే అంజనేయులు, ట్రెజరర్ గా బి ప్రశాంత్, లైబ్రేరియన్ గా డి .శేఖర్ ఎన్నికైనారు.ఈ ఎన్నికలలో ఎన్నికల అధికారిగా ఏ .రాంగోపాల్ , సహాయ ఎన్నికల అధికారిగా ఎముక జంగయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 5 గంటలకు ముగిశాయి. ఎన్నికలలో అధ్యక్షులకు పోటీ ఉండగా, మిగతా బార అసోసియేషన్ సభ్యులంత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమీప ప్రత్యర్థి 13 ఓట్ల తేడాతో షాంపూరి మల్లేష్ సర్ విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన శ్యాంపూరి మల్లేష్ మాట్లాడుతూ కల్వకుర్తి బార్ అభివృద్ధికి, న్యాయవాదుల సంరక్షణకు, సీనియర్ న్యాయవాదుల సహాయ, సహకారాల మేరకు ముందుకు వెళ్తానని ఆయన అన్నారు. తన గెలుపుకు సహకరించిన న్యాయవాదులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రాయవరం బస్సు ప్రమాదండరాయికల్ వలస కార్మికుల దుర్మరణం




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 26స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులతో కలుసుకోవాలన్న ఆశతో బయలుదేరిన వలస కార్మికుల ప్రయాణండ క్షణాల్లోనే విషాదగాథగా మారింది. ఆంధ్రాలోని మార్కాపురం జిల్లా రాయవరం వద్ద గురువారం జరిగిన ఘోర బస్సు ప్రమాదం జగిత్యాల జిల్లా రాయికల్, కోరుట్ల ప్రాంతాల్లో విషాదాన్ని నింపింది. జగిత్యాల జిల్లా నుంచి కూడా ఈ బస్సులో ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. కోరుట్ల నుంచి ఆరుగురు, జగిత్యాల నుంచి ఇద్దరుడమొత్తం జిల్లా నుంచి ఎనిమిది మంది ఈ ప్రమాదంలో చిక్కుకున్నట్లు తెలిసింది. వారి పరిస్థితిపై కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ దుర్ఘటనలో రాయికల్ మండలంలోని రామారావుపల్లె గ్రామంలో స్థిరపడిన ఉప్పు రమాదేవి, రాయికల్ పట్టణంలో పనిచేస్తున్న వెంకటేష్ మంటల్లో కాలిపోయి మృతి చెందినట్లు సమాచారం. కష్టపడి జీవనం సాగిస్తున్న వీరు ఇలా ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో మునిగిపోయాయి. ఇంకా రత్నమ్మ, కిరణ్ తీవ్రంగా గాయపడగా, మరికొందరు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ప్రతి నిమిషం వారి ప్రాణాల కోసం కుటుంబ సభ్యులు ఆందోళనతో వేచి చూస్తున్నారు. ఒకే ప్రమాదం ఎన్నో కుటుంబాలను కన్నీటి మడుగులో ముంచేసింది. స్వగ్రామాలకు చేరుకుని తమవారిని చూడాలన్న ఆశలు బూడిదైపోయాయిడ మిగిలింది అంతులేని వేదన మాత్రమే.


# 'పంచాయితీ అధికారులపై చర్యలకు ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు "


**పంచాయితీ నుంచి ఎటువంటి ధ్రువీకరణ పత్రమే లేకుండా రెక్టి ఫికేషన్ డిడ్ ఎలా సాధ్యం**

**ప్లాట్ హద్దులు మార్చే విధంగా రెక్టి ఫికేషన్ డిడ్ వెనుక పంచాయతీ అధికారుల ప్రమేయం?!**

**పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలను సైతం పట్టించుకోని అధికారులు?... 15 నెలల తరువాత నివేదిక వెనుక ఆంతర్యం ఏమిటి??**


**సరైన నివేదిక సమర్పించడంలో మండల పంచాయతీ అధికారి ( ఎంపీ ఓ) విఫలమయ్యారని,అతడి పై చర్యలు తీసుకోవాలంటూ బాధితుల ఫిర్యాదు**


గ్రామ పంచాయతీ కార్యాలయము, పుట్టపాక
మం. నారాయణపురం-508 253, జిల్లా నల్లగొండ. (ఆం.ప్ర.)
OFFICE OF THE GRAMAPANCHAYATH, PUTTAPAKA
Mdl. Narayanapur-508 253, Dist. Nalgonda. (A.P.)
Date: 28-8-2013


పంచాయతి కార్యదర్శి గ్రామ పంచాయతి పుట్టపాక గారి ఉత్తర్వులు
మండలం: నారాయణపురం, జిల్లా నల్లగొండ.

ఇట్టి యాజమాన్యపు మార్పిడి ఈ రోజు తేది: 05-01-2012 నుండి అమలులోకి రాబడి సదరు ఆస్తిపై గ్రామ పంచాయతికి చెల్లించవలసిన పన్నులు వగైరా నూతన యజమాని చెల్లించుటకు ఉత్తర్వులు ఇవ్వనైనది.

పంచాయతి కార్యదర్శి


గ్రామ పంచాయతీ కార్యాలయం
పుట్టపాక, మం॥ నారాయణపురం జిల్లా ॥ నల్లగొండ.
నెం. 2657 రశీదు తే. 03/10/2011

(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామపంచాయతీ ఓ ఇంటి స్థలం వివాదంలో అధికారులు వ్యవహారిస్తోన్న తీరు తీవ్ర విమర్శలకు గురవు తోంది. ఇంటి స్థలం పై గత ఎన్నో సంవత్సరాలుగా పూర్తి హక్కులను స్థానిక గ్రామ స్తుడైన బండమీది జంగయ్య కలిగి ఉన్నాడు. అతడి ఇంటి స్థలమైన 320 గజాలను అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి కబ్జా చేసి కడీలు పాతాడు. ఈ విషయాన్నీ బాధితుడు పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టి కి పలుమార్లు తీసుకు వెళ్ళాడు. అయితే ఈ ఇంటి స్థలం విచారణ నివేదిక నిమిత్తం వచ్చిన మండల పంచాయతీ అధికారి సంఘటన స్థలానికి చేరుకోగా, స్థానిక పంచాయతీ కార్యదర్శి తప్పుదోవ పట్టించినట్లుగా తెలుస్తోంది. పంచాయతీ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు బాధితుడు ఫిర్యాదు చేశారు. ఇంటి నెంబర్ 1 - 164 గల 320 గజాల ఇంటి స్థలంలో అక్రమంగా కడీలు నాటి ఇనుప జాలి బిగించిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, దానిని తొలగించే విధంగా ఆదేశాలను జారీ చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ కు సైతం 29 -09-2024 తేదీన బాధితుడు దరఖాస్తు చేశాడు. బాధితుడు చేసుకున్న పిటిషన్ ను విచారించాలని నారాయణ పురం ఎం పీ ఓ ను పంచాయతీరాజ్ కమిషనర్ కు 05-10 -2024 తేదీన ఆదేశించారు. ఈ విషయాన్ని ముందే పసిగట్టిన ఇంటి స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తి ప్లాట్ హద్దు కొలతలు మారే విధంగా గ్రామపంచాయతీ నుండి ఎలాంటి ధ్రువీకరణ లేకుండా తెలివిగా రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు రెక్టిఫికేషన్ డిడ్ చేసుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. స్థానిక పంచాయతీ కార్యదర్శి సహకారం లేకుండా రెక్టిఫికేషన్ డిడ్ చేసుకోవడం ఎలా సాధ్యమని బాధితుడు ప్రశ్నిస్తున్నారు. కానీ ఈ ఇట్టి స్థలాన్ని 1994 సంవత్సరంలో బండమీది జంగయ్య కొనుగోలు చేసి 2010 లోనే ఆస్తి మార్పిడి చేసుకున్నట్టు అతన్ని కుటుంబ సభ్యులు తెలిపారు. 320 గజాలకు , అప్పటి పంచాయతీ కార్యదర్శి రెండు పర్యాయాలు పొజిషన్ సర్టిఫికెట్ ను మంజూరు చేసినట్టు ధ్రువీకరణ పత్రాలను ప్రదర్శించారు . బాధితులు సమర్పించిన ఆధారాలన్నీ కప్పిపుచ్చి ఎటువంటి ధ్రువీకరణ లేకుండా, ప్లాట్ కబ్జా చేసిన వ్యక్తి రెక్టిఫికేషన్ డిడ్ చేసుకునే విధంగా అధికారులు పరోక్షంగా సహకరించడం వెనుక లోగుట్టు పెరుమాళ్ళకే తెలియాలి. గతంలో జరిగిన రిజిస్ట్రేషన్ లో ఏం లోపాలు జరిగాయో గ్రామపంచాయతీ నుండి ధ్రువీకరించకుండానే బండమీది జంగయ్య ప్లాట్ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తి కి, పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి అనుకూలంగా హద్దులు మార్పించడమే కాకుండా, ఎం పీ ఓ నీ తప్పుదోవ పట్టించినట్టు బాధితులు తెలిపారు. పంచాయతీరాజ్ కమిషనర్ కోరిన విచారణ నివేదికను 15 నెలల పాటు తొక్కి పెట్టారని, ఆ తర్వాత డి పి ఓ కు నివేదించినట్లుగా బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు ముకుస్థానిక పంచాయతీ అధికారులు అన్యాయం చేస్తున్నారని ప్రజావాణిలోజిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నారాయణపురం మండల పంచాయితీ అధికారిపై , పుట్టపాక పంచాయతీ కార్యదర్శి పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు బాధితులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు ప్రకారమే నడుచుకున్నాం... ఎంపీవో వివరణ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో ఇరు వ్యక్తుల మధ్య నెలకొన్న ప్లాట్ వివాదంలో తాము నిబంధనల మేరకే నడుచుకున్నామని మండల పంచాయతీ అధికారి ( ఎంపీ ఓ ) నరసింహారావు ఫోన్ ద్వారా వివరణ ఇచ్చారు. బండ మీద కిరణ్ ఈ ప్లాట్ హద్దులను తెలియజేయాలని కోరుతూ చేసుకున్న ఆర్టిఏ దరఖాస్తు కూడా నిబంధనల ప్రకారం తమ వద్ద ఉన్న పత్రాలను గ్రామ పంచాయితీ కార్యదర్శి సత్యం అందజేశారని వెల్లడించారు.

# గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో ప్రమాద భీమా చెక్కు అందజేత



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 26

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాయికల్ శాఖలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారురాలు అల్లకొండ జమున ప్రమాదవశాత్తు మరణించడంతో, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా లభించే ప్రమాద భీమా సౌకర్యం కింద నామిని అయిన అల్లకొండ సుధాకర్ (కుమారుడు)కు రూ.1 లక్షల చెక్కును రాయికల్ ఎస్.ఐ. సి.హెచ్. సుధీర్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎస్. మధు, సీనియర్ ఆఫీసర్ జి. రాము, జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సుధీర్ రావు మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపారులు, ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంకు రుణ సేవలు అందిస్తూ, నామమాత్రపు చార్జీలతో ప్రమాద భీమా కల్పించడం ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు. అదేవిధంగా, 24 గంటలపాటు ఏటీఎం సేవల ద్వారా రాయికల్, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీర్చుతున్నట్లు చెప్పారు. అనంతరం బ్రాంచి మేనేజర్ ఎస్. మధు మాట్లాడుతూ మైక్రో ఏటీఎం, ఏఈపీఎస్ సేవల ద్వారా వినియోగదారులకు సులభంగా నగదు లావాదేవీలు నిర్వహించే అవకాశముందని పేర్కొన్నారు. ఈ-కేవైసీ విధానంతో ఖాతాల ప్రారంభం, తక్కువ వడ్డీ రేట్లతో బంగారు ఆభరణాలపై రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామానికి చేరువగా బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కస్టమర్ సర్వీస్ పాయింట్ల ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించినట్లు చెప్పారు.అలాగే, సేవింగ్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన ఫోటోలు, జిరాక్స్ ప్రతులను బ్యాంకులోనే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపార అభివృద్ధి కోసం వ్యాపారులకు రుణాలు, కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై కూడా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. వినియోగదారులు ఈ సౌకర్యాలను వినియోగించు కోవాలని కోరారు.

# ప్లాస్టిక్ నిషేధానికి ముందడుగు

## రామాజీపేటలో స్టీల్ ప్లేట్ల విరాళం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో 1994లో స్థాపించబడిన శ్రీ వేంకట సాయి సేవా సమితి సభ్యులు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యం కాపాడాలనే సదుద్దేశంతో గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా సుమారు రూ.20,000 విలువగల 250 స్టీల్ ప్లేట్లను ఆలయ కమిటీకి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే నష్టాలను గుర్తించి ఇలాంటి చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకట సాయి సేవా సమితి సభ్యులు అంబాల రాంరెడ్డి, దశమందం రాంరెడ్డి, దశమందం లక్ష్మణ్, వట్టిమల్ల రాజసాగర్, సంద భూమ నరసయ్య, బద్దినపల్లి లింగం, చింతలూరి కమలాకర్, కొల్లూరి నర్సయ్య, అయిత కళాధర్, గడ్డం మల్లారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్ధం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, దుగ్యాల రాజేశ్వర్ రావు, అయిల్లేని గంగారెడ్డి, గుజ్జుల కిరణ్, దుగ్యాల రమాపతి రావు, సూర విజయ్, ఏనుగంటి పెద్ద లింబన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీరామ కథ పారాయణం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల దుర్గామాత మండపంలో బుధవారం రాత్రి తెలుగు తేజం అవార్డు గ్రహీత కనికరపు వీరస్వామి ఆధ్వర్యంలో శ్రీరామ కథ పారాయణం వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీరామ కథ పారాయణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నట సామ్రాట్ అవార్డు గ్రహీత బొమ్మిడి నరేష్ పాల్గొని శ్రీరామ కథ పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... శ్రీరామ కథ పారాయణం అత్యంత పుణ్యప్రదమైనదని, మనసు ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని,ధర్మ మార్గంలో నడిపే శక్తిని ఇస్తుందని ప్రబోధించారు. రామాయణాన్ని పారాయణం చేయడం వల్ల కష్టాలు తొలగిపోయి కార్యసిద్ధి కలుగుతుందని, పాపాలు నశించి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కారణజన్ముడు తులసీదాస్ జన్మవిధానాన్ని చక్కగా వివరించారు. జగిత్యాల, అల్లీపూర్, ఉప్పుమడుగు భజన మండలి ఆధ్వర్యంలో భక్త గాన కచేరి నిర్వహించగా గ్రామస్తులు విని తరించి తన్మయులయ్యారు. అనంతరం నిర్వాహకులు గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి, వార్డు సభ్యులు చెట్లపెల్లి అంజన్న, తోట్లె రాజరెడ్డి, దొమ్మటి లావణ్య, నాయకులు, గ్రామస్తులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి సీజన్ లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

**గతం లో కన్నా ఎక్కువ మామిడి దిగుబడి రాబడతాం**

**గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి**

**మామిడి సీజన్ దృష్ట్యా రైతులు, వర్తకులు, సంబంధిత అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన పాలకవర్గం**



ఎల్బీనగర్ 26 మార్చి

పండ్ల రారాజు మామిడి సీజన్ నేపథ్యంలో బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి పండ్లు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వర్తకులను కోరారు. రైతులకు అండగా పాలకవర్గం ఉందని, వారికి మార్కెట్ లో విశ్రాంతి గదులు, కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పెద్ద సంఖ్యలో వాహనాలు వస్తున్నందున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. అవసరమైతే పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేస్తానని, నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. వ్యాపారులకు ఇబ్బంది కలగ కుండా మంచినీరు, వైద్య సదుపాయాలు, రోడ్డు మరమత్తులు, శానిటేషన్ పనులు చేపడతామని చెప్పారు. మామిడి పండ్లకు కల్తీ రసాయినాలు వాడొద్దని, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆమోదించిన ఇథలీన్ పదార్థాలను వాడాలని చెప్పారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ హెచ్చరించారు. నిఘా, విజిలెన్స్ విభాగం ఎప్పటి కప్పుడు తనిఖీలు నిర్వహిస్తుందని అన్నారు. గత ఏడాది ఒక లక్ష నలభై వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని చెప్పారు. ఈ ఏడాది దాన్ని అధిగమించాలని, ప్రతి వారం పాలకవర్గం సమావేశమై ఏర్పాట్లు పర్యవేక్షిస్తామని చెప్పారు. రైతుల సంక్షేమశీ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ, ఐపీఎం, పోలీస్, ట్రాఫిక్, ఫైర్ కి సంబంధించిన అధికారుల తో పాటు పాలకవర్గం వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర చారి, సభ్యులు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, నవరాజ్, లక్ష్మి, గణేశ్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు మార్కెట్ అధికారులు, సిబ్బంది, పలువురు వర్తకులుడరైతులు పాల్గొన్నారు.

# బిసి టైమ్స్ & బిసి సమాజ్

**ఆధ్వర్యంలో చాకలి (రజక) సర్పంచులకు రవీంద్ర భారతిలో సన్మానం**

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి నీ సన్మానించి జ్ఞాపిక అందించిన బీసీ సమాజ్**

**రాష్ట్రంలోనే 2 వ మెజార్టీ ఇచ్చిన గ్రామాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచులుగా ఎన్నికైన చాకలి(రజక )సర్పంచులకు ఆత్మీయ అభినందన సత్కారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన బీసీ టైమ్స్ & బీసీ సమాజ్ కమిటీ సభ్యులు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసిన బిసి టైమ్స్ అండ్ బిసి సమాజ్ కమిటీ సభ్యులు అనంతరం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను రాష్ట్రంలోనే 2వ మెజార్టీ సర్పంచిగా గెలిపించినటువంటి గ్రామ ప్రజల రుణం గ్రామాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. అలాగే ఈ విధంగా గెలిచినటువంటి సర్పంచులకు సన్మానం చేస్తూ ప్రోత్సహిస్తున్నటువంటి బీసీ టైమ్స్ అండ్ బీసీ సమాజ్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ



నాయకులు వట్టికోటి శేఖర్ -ధనుశ్రీ దంపతులు,జర్నలిస్టులు మన తొలివెలుగు రఘు, సర్వేల్ సర్పంచ్ చందన రాజు,రాచకొండ టీవీ 5 రమేష్ , రాష్ట్రవ్యాప్తంగా రజక సర్పంచులు రజక బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# చెత్త సేకరణలో అందరూ సహకరించాలి..

మాదాపూర్ వార్త మిర్రర్ : రివ్యూ మీటింగ్ శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాల్ లో కమిషనర్ శ్రీజన ఐఎఎస్ అధ్యక్షతన జరిగింది.ముఖ్యంగా ఇంటి ఇంటి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త తీసుకునే కార్యక్రమాన్ని ఇంకా విజయవంతం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ లో భాగంగా ప్రతి షాపు యజమాని ఆటో డ్రైవర్ కు చెత్త ఇచ్చే విధంగా చేయాలని లేనిచో పెనాల్టీ విధించాలి అని నిర్ణయించారు. మరియు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య కిచర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఇంజనీరింగ్ కి సంబంధించినటువంటి పలు సమస్యలపై కూడా మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ప్రతి పనిని లోతుగా పర్యవేక్షించి అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జి శ్రీజన ఐఎఎస్ మాట్లాడుతూ.. ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు.ఈ మీటింగ్ లో



జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఐ ఎ ఎస్ శేరిలింగంపలీ జోన్, అపూర్వ చౌహాన్ ఐ ఎ ఎస్ కూకట్పల్లి జోన్, అన్ని జోన్స్ కి సంబంధించిన ఆల్ డిప్యూటీ కమిషనరులు, ఆల్ డిఈ, ఎస్ డబ్ల్యుఎంఎస్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తో కలసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా

**రాయికల్ మండలంలో మహిళ సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన**

**జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో 20 లక్షలతో రెండు, భూపతి పూర్ గ్రామంలో 20 లక్షలతో రెండు,వడ్డే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి,వడ్డెర కాలనీ లో 10 లక్షలతో ఒకటి,చర్ల కొండాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి మహిళా సంఘం భవనాలకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో 60 కి పైగా మహిళా సంఘం భవనాలు మంజూరు అయ్యాయి. మహిళా సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. మహిళలకు 1300 కోట్ల బ్యాంక్ వడ్డీ ప్రభుత్వం చెల్లించింది. 200



యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, రేషన్ కార్డులు,ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. ఆరోగ్య శ్రీ వైద్యం 10 లక్షల కు పెంచింది. అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాల మంజూరు అయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం ప్రత్యేక శ్రద్ధ ...235 కోట్ల తో 450 పడకల ఆసుపత్రి జగిత్యాల కు మంజూరు అయింది. ప్రభుత్వం తో కలసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా..ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వేసవిలో తాగు నీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తో పేదల కళ్ళ లో ఆనందం. రాష్ట్రం లో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా జగిత్యాల కు 3500 మంజూరు అయ్యాయని,రాయికల్ మండలానికి 911 ఇండ్లు మంజూరు అయ్యాయి. రైతు భరోసా, రుణ మాఫీ, వ్యవసాయ యాంత్రీకరణ తో రైతులకు అండగా తెలంగాణ సర్కార్. టాటా కంపెనీ తో కలిసి అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ ఏటీసీ కేంద్రం తో ఏర్పాటు తో వృత్తి విద్య కోర్సులో నైపుణ్యం సాధించి యువత మహిళలు ఉపాధి అవకాశాలు పొందవచ్చు.రాయికల్ పట్టణంలో 7 కోట్ల టెండర్ లు పూర్తి అయ్యాయి అని పనులు జరుగుతున్నాయి అన్నారు. రాయికల్ మండలం లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి తహసీల్దార్ నాగార్జున, ఎంపీవో సుష్మా, ఏఈ ప్రసాద్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు గ్రామ, మండల నాయకులు, అధికారులు, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ దివ్య చరితం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి జ్యోతిర్మయి, శుభలక్షణ శోభితాంగి శశిముఖి శాంతస్వరూపిణి; రఘువంశ తిలకుడైన రాముని హృదయరత్నమై, భువనమంత వెలుగొందె భక్తజన పావన సౌభాగ్యము! మృదుమందహాస విహారిణి మానస సరస్సు కమలమై,మంగళ గుణగణ గర్భిణి మాతృస్వరూపిణి మాధుర్యమై;అరణ్యాంతర గాఢవిపినమున అనుబంధమై నిలిచినది,అనురాగ దీప్తి సాక్షిగా అచంచల సత్యసంకల్పమై! రామో విగ్రహవాన్ ధర్మో రమణీయ గుణసాగరో,సీతా సహచర్యమున్ సదా సౌమ్యమూర్తి సుపావనుడు;సముద్రం సైతం సంభ్రమించు శౌర్య గంభీర వైభవం,సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే స్తుతించెను!విరహాగ్ని వేడిలోనూ విశ్వాస దీప్తి మాయంకాక,సీతా హృదయం సత్యసింధు స్ఫటికమై నిలిచెను;రాముని నామస్మరణే రక్షణమై మార్గదర్శిగా,ధర్మదీపికగా దివ్యదాంపత్య గాథను నిలిపెను! అశోకవాటికలో ఆర్తిగా నిలిచిన ఆ మంగళ రూపం,అమృతధారల కన్నీరై ఆకాశమున్ పలికె గాథ;ఆ దుఃఖ గాఢతను చీల్చి ఆంజనేయుని దర్శనముతో,ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస సాక్షిగా!లంకాపురి లయగర్జనలో రామబాణ జ్వాలలతో,దశముఖ దర్ప దహనమై ధర్మజయం ఘోషించగా;సీతా రాముల కలయికలో సర్వలోక మంగళ గానం,సత్యసంధాన సౌభాగ్యమై సకలజన హృదయముల నిండె!శ్రీరామ సీతల నామమిదే శాశ్వత మంత్రస్వరూపము,చిత్తశుద్ధి చెలిమెలై చిగురించే చైతన్య దీపము;భక్తి పరవశ తరంగిణిలో భవసాగరము దాటించు,పరబ్రహ్మ సాక్షాత్కార పథమిదే పావన సత్యముచైత్రమాస శుక్లపక్ష నవమి పుణ్యకళ్యాణ పర్వదినంబున,సేవాసౌభాగ్య సుధాసింధువై నా చిత్తమున్ పరిపూర్ణమై; మంజుల పత్తిపాటి మృదులకరాంబుజములందుశ్రీ సీతారామ కల్యాణ కృత్యము సుగంభీరమై సాగుచుండగా,కరుణామయా! కటాక్ష కృపాప్రవాహమే కలిగించితివి ఈ మహాభాగ్యమున్ రామయ్య!భక్తి పరవశ హృదయంతో శరణాగతి సమర్పించగా,జన్మార్థక పరమసాఫల్యమై జయనినాదములై విరిసె!శ్రీ సీతారామ చరణారవింద సేవాసుధా ప్రసాదమున్ స్ఫూర్తి సింధువై,మంజుల కలమున్ కళామాత కృపతో పద్యరత్నాల వికాసమై;భక్తహృదయ భావసుమాల వాక్సుధా ప్రవాహమున్ వెలిగించగా ,సీతారామ కటాక్షమే ధన్యజీవిత సత్యమై నిలిచె! శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు!

రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,
చరవాణి 9347042218
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు..





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి , అధికారులకి, అనధికారులకి, పాత్రికేయ మిత్రులకి కొండాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం యాదవ్, సందీప్ యాదవ్ లు శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేసారు.

# మద్యం దుకాణాలను మూసివేయాలి.

**-ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఆదేశం.**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 26 : శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు గాను,27 మార్చి 2026 (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు కమిషనరేట్ పరిధిలోని అన్ని వైన్ షాపులు, కల్లు దుకాణాలు (టాడీ షాప్స్), బార్లు మరియు రెస్టారెంట్లలోని బార్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి.అయితే స్టార్ హోటళ్లు,రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ నిబంధన నుండి మినహాయింపు కల్పించబడింది. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు



# సంక్షేమ పథకాలన్నీ ఆడపడుచుల పేరుతోనే: కిచ్చెన్న

**-కందుకూరు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలి**

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కెఎల్ఆర్ సహపంక్తి భోజనం**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 26 : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొత్తూరు, గఫూర్ నగర్, ముచ్చర్ల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఇంటి ఇల్లాలి పేరుతోనే సంక్షేమాలు: కిచ్చెన్న సొంతింటి కలను నెరవేర్చుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లల్లో గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ముచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ నేతలతో కలిసి గృహ ప్రవేశాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు కొత్తూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ సహా వార్డు సభ్యులు కె ఎల్ ఆర్ ను సన్మానించారు. ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ సర్కార్‌సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతోనే ఇస్తున్నామని కేఎల్ఆర్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సహా ఆడపడుచులు ఆత్మగౌరవంతో బతికేలా... డ్వాక్రా రుణాలు, సోలార్ ప్లాంట్లు ఇలా మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నామని లక్ష్మారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్లు, ఎస్సీ,ఎస్టీ, బీసీ సెల్ నేతలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పరిగెత్తే నాయకుడు

## - సర్పంచ్ పుల్లగుల కృష్ణ రెడ్డి



కల్వకుర్తి మార్చి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-గ్రామ అభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాదు. ప్రజల ఆరోగ్యం,సంక్షేమం, భవిష్యత్తు అని కలిసిన సమగ్ర దృష్టి అవసరం. ఈ దిశగా కృషి చేస్తున్న కుర్మిద్ద గ్రామ సర్పంచ్ పుల్లగూల్ల కృష్ణ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారు.

### గ్రామ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం


ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాదులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామం నుంచి దాదాపు 50 మందిని దగ్గరుండి పంపించడం జరిగింది. వారి సౌకర్యాల కోసం వార్డు సభ్యులను కూడా వెంట పంపించి, అక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని వార్డు సభ్యులకు తెలియజేశారు.ఒక్కో వ్యక్తి పై సుమారు రూ.30,000 వరకు ఖర్చు చేస్తూ అక్కడ వైద్య సేవలు అందించిన వైద్యులకు సర్పంచ్ కృష్ణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మరి ఎక్కడ వైద్య శిబిరాలు జరిగిన దగ్గరుండి పంపిస్తామని వారికి తోడుగా మేము కూడా ఉంటామని అన్నారు.సర్పంచ్ కృష్ణ రెడ్డి గ్రామ యువతకు ప్రోత్సాహంఉగాది పండుగ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలో యువతలోని ప్రతిభను వెలికితీయడంలో భాగంగా క్రీడలు, వృత్తి నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉగాది సందర్భంగా డ్రైవర్ల కోసం రివర్స్ డ్రైవింగ్ పోటీలను నిర్వహించి, విజేతలకు మొదటి బహుమతిగా 10,000 రెండవ బహుమతిగా రూ" 5,000 అందజేశారు. ఈ కార్యక్రమం యువతలో ఉత్సాహాన్ని నింపింది.



### సామాజిక బాధ్యత పేదలకు అండగా సర్పంచ్

గ్రామంలోని పేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే వారికి తక్షణ సహాయంగా రూ"5,000 అందిస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు. కష్టకాలంలో అండగా నిలిచే నాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారు.కృష్ణ రెడ్డి సేవలు ముఖ్యాంశాలు:గ్రామం నుంచి 50 మందికి ఉచిత వైద్య శిబిరంఒక్కొక్కరిపై రూ.30,000 వరకు వైద్య ఖర్చువార్డు సభ్యులతో పర్యవేక్షణఉగాది సందర్భంగా రివర్స్ డ్రైవింగ్ పోటీలుపేద కుటుంబాలకు రూ.5,000 ఆర్థిక సహాయంయువత నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహంప్రజల మన్ననలు పొందిన నాయకుడుస్వంత వ్యాపారాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనబెట్టి గ్రామాభివృద్ధికే తన సమయాన్ని అంకితం చేస్తున్న కృష్ణ రెడ్డి గారు, ఇప్పటివరకు ఏ సర్పంచి చేయని విధంగా సేవలు అందిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాన్ని ముందుకు నడిపిస్తూ నిజమైన ప్రజా నాయకుడిగా నిలుస్తున్నారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ సేవలందిస్తున్న కృష్ణ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కుర్మిద్ద గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 26

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో గణపతి పూజ,స్వస్తి,పుణ్యాహవాచనం, కలశస్థాపన అంకురార్పణ ధ్వజారోహణ కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కత్తి సుధాకర్ శర్మ పెద్ది కిషోర్ శర్మ వేదమంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ శుక్రవారం రోజున శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ ఉత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణ ఉత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. తదనంతరం పదివేల మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ




కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి దంపతులు, గుర్రం వెంకటేశం,వర్గాల వెన్నెల రవి గౌడ్ దంపతులు, తూర్పాటి నరసింహ,19 వ వార్డు కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్ అనిత దంపతులు,బొంగు జంగయ్య గౌడ్,16వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్,సుర్వి నర్సింహా గౌడ్, చిక్క నరసింహ,ముత్యాల భూపాల్ రెడ్డి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, బత్తులశ్రీశైలం గౌడ్,మును కుంట్ల సత్యనారాయణ గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్,కంచరకుంట్ల వెంకటరెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి,బోడిగే బాలకృష్ణ గౌడ్ ,బొబ్బిళ్ళ శ్రీరాములు ఉడుగు మల్లేష్ గౌడ్, డాకోజి లక్ష్మీనారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# అమరజీవి కామ్రేడ్. ధర్మ బిక్షం పోరాట స్ఫూర్తితో
# గీత కార్మికుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం అవ్వాలి

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.రాగీర్ కృష్ణయ్య..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 26 తెలంగాణ రాష్ట్రంలోనీ కల్లుగీత కార్మికులు తమ వృత్తి రక్షణ కోసం. తమ కుటుంబాల సంక్షేమం కోసం.తమ వృత్తి ఆధునీకరణ కోసం. యువకులకు కార్మికులకు మహిళలకు ఉపాధి అవకాశాల కోసం కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం పోరాట స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధమయి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ఆందోళనలు ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని అదే ఆ మహనీయులకి మనమిచ్చే నివాళులు అనే కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమరజీవి కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం విగ్రహానికి కల్లుగీత కార్మిక సంఘం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు అనేక రకాల ఉద్యమాలు నిర్వహించి కొన్ని హక్కులు సాధించుకున్నామని ఇంకా సాధించుకోవాల్సిన అవసరం ఉన్నదని ఎన్ని ప్రభుత్వాలు మారిన గీత కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని గీత కార్మికుల జీవితాలను మార్చేలా బడ్జెట్లో నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తూ వృత్తిని ఆధునికరించడంలో కానీ సంక్షేమంలో గీత కార్మికులను ఉంచడంలో గాని అన్ని ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వాలు గీత కార్మికుల సంక్షేమ విషయంలో వెనుకడుగు వేసిన పరిస్థితులలో మనము అమరవీరులు ఇచ్చిన స్ఫూర్తితో వారి పోరాట మార్గాన్ని అనుసరించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి మన సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉన్నదని దానికి కల్లుగీత కార్మిక సోదరులందరూ నడుము



కట్టాలని పిలుపునిచ్చారు. ధర్మ బిక్షం గారు తన జీవితాంతం కల్లుగీత కార్మికుల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడారని వారి పోరాట స్ఫూర్తిగా గీత కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం. తాజా మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మదాసు గౌడ్. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంతటి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య. మండల అధ్యక్షులు మారగోని అశోక్ జిల్లా కమిటీ సభ్యులు ఉష్కాగుల రమేష్ తదితరులు ఉన్నారు

# చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాడూరి పరమేష్ ఎన్నిక..





చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 26( వార్త మిర్రర్ ):

చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం రోజున ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మొత్తం 37 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, ఎన్నికల అధికారులు రాధాకిషన్ రావు, కానుగుల వెంకటయ్య ఫలితాలను వెల్లడించారు.అధ్యక్షుడు తాడూరి పరమేష్ ప్రత్యర్థి వాకిటి నరసింహారెడ్డిపై 17 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శిగా పలమటి మహిపాల్ రెడ్డి ప్రత్యర్థి పాల పరమేష్‌పై 11 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ ప్రత్యర్థి జంపాల శ్రీశైలంపై 15 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఉపాధ్యక్షుడిగా పిట్టల బిక్షమయ్య, కోశాధికారిగా అల్లి స్వాతి, లైబ్రరీ సెక్రటరీగా నర్రి స్వామి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దేశగోని శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎండి. ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు..

## అప్పుడు 59.. ఇప్పుడు గుండు సున్నా..
## హీరో అనుకుంటే జీరో అయ్యాడేంట్రా.. ఈ తోపు బౌలర్ ఎవరంటే.?




పెర్త్ టెస్ట్ దద్దరిల్లిపోయింది. తొలి రోజు బౌలర్లు ఊచకోత కోశారు. అటు స్టార్క్.. ఇటు బెన్ స్టోక్స్.. విరుచుకుపడ్డారు. ఒకరు ఏడు వికెట్లు తీయగా.. ఇంకొకరు ఐదు వికెట్లు పడగొట్టాడు. మరి ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి. జట్టుకు ప్రధాన బౌలర్‌గా రాణించాలంటే.. అందరి పని కాదు. ఎంత తోపు బౌలర్ అయినప్పటికీ.. ఎప్పుడోకప్పుడు ఫెయిల్ అవ్వాల్సిందే. సరిగ్గా ఇక్కడొక బౌలర్ కూడా అంతే.! ప్రధాన బౌలర్లలో ఒకరు గాయం కారణంగా వైదొలిగిన ప్లేస్‌లో వచ్చి.. అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు మెయిన్ బౌలర్‌గా మారి.. అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. మరి అతడెవరో కాదు.. స్కాట్ బొలాండ్. పెర్త్ వేదికగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య యాషెస్ సిరీస్ మొదలైంది. ఈ సిరీస్ మొదటి మ్యాచ్‌లో ఆసీస్ పేస్ ద్వయం ప్యాట్ కమిన్స్, జోష్ హెజిల్‌వుడ్ దూరమయ్యారు. ఇక హెజిల్‌వుడ్ స్థానంలో జట్టులోకి వచ్చిన బొలాండ్.. ప్రధాన బౌలర్‌గా తన కోటా మొదలుపెట్టాడు. అయితే ఎప్పటిలానే ఈసారి కూడా అదరగొడతాడని అందరూ అనుకుంటే.. బొక్కబోర్లాపడ్డాడు. 10 ఓవర్లు వేస్తే.. వికెట్ తీయకుండా 62 పరుగులు ఇచ్చాడు. మిగిలిన బౌలర్లు.. మరీ ముఖ్యంగా స్టార్క్.. తన కెరీర్ బెస్ట్ నమోదు చేశాడు. 58 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టాడు. ఇదిలా ఉంటే.. యాషెస్ టెస్ట్ మొదటి రోజు ఇంగ్లాండ్ 172 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 9 వికెట్లు నష్టపోయి 123 పరుగులు చేసింది. అటు ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ ఏడు వికెట్లు పడగొట్టగా.. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఐదు వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే.. కమిన్స్, హెజిల్‌వుడ్, స్టార్క్‌లో ఒకరు లేని సమయంలో జట్టులోకి వచ్చే బొలాండ్.. వచ్చిన ప్రతీసారి వికెట్లు పడగొట్టాడు. అలా 24 ఇన్నింగ్స్‌లలో 15.52 యావరేజ్‌తో 59 వికెట్లు పడగొట్టాడు. ఇక కొత్త బంతితో అయితే 4 ఇన్నింగ్స్‌లలో 46 యావరేజ్‌తో 3 వికెట్లు తీశాడు.

## ఇది క్రికెట్ మ్యాచ్ కాదు మామ
## వికెట్ల పండుగ..బౌలర్ల దెబ్బకు బ్యాట్స్‌మెన్ బెంబేలు



సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. 1: సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇంగ్లండ్‌ను కూల్చగా ఆ తర్వాత ఇంగ్లండ్‌కు చెందిన బెన్ స్టోక్స్ ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్కోరు కంటే ఇంకా 49 పరుగులు వెనుకబడి ఉంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆ నిర్ణయం బెడిసికొట్టింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ మొదటి రోజు, మొదటి ఓవర్ చివరి బంతికే జాక్ క్రాలీని డకౌట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ తీశాడు. ఇంగ్లండ్ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఓలీ పోప్ (46 పరుగులు), హ్యారీ బ్రూక్ (52 పరుగులు) మధ్య 55 పరుగుల భాగస్వామ్యం కొంత ఊరటనిచ్చింది. 5 వికెట్లకు 160 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ 51 పరుగుల వద్ద ఔట్ అయిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. తరువాత 12 పరుగుల్లోనే మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయి, ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మిచెల్ స్టార్క్ ఒక్కడే 7 వికెట్లు తీసి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.

## టీమిండియా బౌలర్లకు చుక్కలు చూపించిన
## బంగ్లాదేశ్.. 18 బంతుల్లో 48 రన్స్ చేసిన మెహరూబ్



రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్‌ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ౖరైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్‌ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ముఖ్యంగా మ్యాచ్ చివరిలో బంగ్లాదేశ్ బ్యాటింగ్ చేసిన తీరుతో భారత శిబిరంలో ఆందోళన మొదలైంది.దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇండియా కెప్టెన్ జితేష్ శర్మ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనితో ఫైనల్లో అడుగుపెట్టాలంటే టీమిండియా ముందు 195 పరుగుల భారీ లక్ష్యం ఉంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు ఓపెనర్లు హబీబుర్ రెహమాన్ సోహన్, జిషాన్ ఆలం మంచి ఆరంభాన్ని ఇచ్చారు.